# గ్రహజ్యోతి

**24-1-92 నుండి 1-2-92 వరకు**

**-పి.వి.యస్.రెడ్డి**

**మేషం:** ప్రయాణాలు లాభిస్తాయి. ఆర్థిక లావాదేవీలకు, ప్రభుత్వ లావాదేవీలకు మంచి అనుకూల సమయం. సంప్రదింపులు జరిపే అవకాశం వుంది. వ్యాపారమందు, పరిశ్రమలందు క్రయ,విక్రయములందు అనుకూలత లభించును.

**వృషభం:** ఈ వారం కొంత వరకూ నిరుత్సాహంగా ఉండును. లీగల్ వ్యవహారము లందు అనుకూలత లభించదు. వృత్తి వ్యాపారము లలో కూడా కొన్ని ఇబ్బందులు కలుగును. కుటుంబ సమస్యలు ఎదురవును.

**మిథునం:** ఈ వారంలో కొంత మనస్తాపము, శరీరమందు అనారోగ్యత, వ్యాకులత కలుగును. రావలసిన డబ్బు చేతికి అందకుండుట, మీ ప్రయత్నాలకు కొంత అవరోధము కల్గును.

**కర్కాటకం:** ప్రయాణములు అనుకూలించవు. స్త్రీ సౌఖ్యము, విందు భోజనప్రాప్తి. వినోదములు తిలకించుట జరుగును. అవసరములకు సరిపడ ధనము అందగలదు. ప్రయత్న కార్యములు తటస్థత చూపును. 25వ తేదీ అనుకూల దినం.

**సింహం:** నూతన వస్తు, వస్త్రప్రాప్తి, ధనధాన్య సమృద్ధియు, విద్యా గోష్ఠియు, వ్యాపారమునందును, పరిశ్రమలందును, విద్యలయందు, మంచి ప్రోత్సాహము కల్గును. నూతన ప్రయత్నాలు నెరవేరుట మొదలగునవి కల్గును.

**కన్య:** విద్వాంసులతో పరిచయం కల్గును. క్రయ, విక్రయముల వలన లాభము కలుగును. కోర్టులయందును, రాజకీయములయందును వ్యతిరేకత చూపును. బంధు మిత్రాదులను కలుసుకొనుట జరుగును. 24, 30 తేదీలు అనుకూల దినాలు. శుభకార్యములకు ధర్మకార్యములకు డబ్బు ఖర్చు అగును.

**తుల:** వాహన సౌఖ్యము, వ్యాపారములో అభివృద్ధి, మనస్సు సంతోషముగా ఉండుట. ధనధాన్య వృద్ధియు, మంచి విషయములను గురించి ఆలోచించుట, సంగీత సాహిత్య, కళా రంగమందు మంచి ప్రోత్సాహం లభించును. ప్రయత్న కార్యసిద్ధి కలుగును.

**వృశ్చికం:** కళత్రమూల సౌఖ్యం. ఆరోగ్యం, ప్రేమికులతో ఉల్లాసంగా కాలం గడుపుట. వస్తువులు, వస్త్రములు, అలంకరణ సామాగ్రి సేకరించుటయు, క్రయ విక్రయములయందును, వ్యాపారమునందు, పరిశ్రమలందును మంచి ప్రోత్సాహము లభించును. కోర్టులయందు తటస్థత యుండును.

**ధనుస్సు:** దూర ప్రాంతములనుండి సమాచారములు అందుట. కవులకు, రచయితలకు మంచి ప్రోత్సాహము కల్గును. ఆర్థిక విషయములో కొంత ఇబ్బంది కల్గును. వృత్తి ఉద్యోగ వ్యాపారములందు ప్రోత్సాహకరంగా ఉండును.

**మకరం:** బంధుమిత్రులతో భేదాభిప్రాయములు కల్గును. మనోవైకల్యము. అకాల భోజనము. ప్రభుత్వ లావాదేవీలందు, ఆర్థిక లావాదేవీలందు, స్వల్ప వ్యతిరేకత కల్గును. ఉత్తర ప్రత్యుత్తరములు అనుకూలించును. 28వ తేదీ అనుకూల సమయము.

**కుంభం:** ప్రేమానుబంధాలు బలపడతాయి. కుటుంబములో సౌఖ్యం, అభివృద్ధి, ప్రయత్న కార్యసిద్ధి, ధనలాభం, సోదర సోదరీల సహకారము లభించుట, క్రయ విక్రయములయందు. వృత్తి ఉద్యోగ వ్యాపారములందు అభివృద్ధి కల్గును.

**మీనం:** ఆరోగ్యం, ధనలాభం, ఆనందం, ఉత్సాహం, సుఖం, బంధు సమాగమం. వ్రాత పనులయందు, ఉత్తర ప్రత్యుత్తరములయందు, కోర్టులయందు జయము కల్గును. పరిశ్రమల యందు, వ్యాపారమునందు, ఉద్యోగమునందు ప్రోత్సాహం, అభివృద్ధి లాభదాయకంగా ఉండును.

*

# భారతీయుడి తెలివి

అమెరికా దేశస్థుడు, రష్యా దేశస్థుడు, చైనా దేశస్థుడు, మన భారతీయుడు నలుగురు మంచి స్నేహితులు. నలుగురికీ ఒకేసారి పెళ్ళిళ్ళయినాయి. నలుగురి భార్యలు అందమైన వారే! నలుగురి సంపాదనలు కూడా అంతంత మాత్రమే. నలుగురుకీ తండ్రులు ఆర్జించి పెట్టిన ఆస్తిపాస్తులంటూ ఏమీ లేవు. నలుగురూ పేదవారే!

పెళ్ళయిన 4 సంవత్సరాలలోనే బ్రతుకులో అనేక బాధలు, కష్టాలు అనుభవించి, నానా యాతనలు పడి ఇక ఆ బాధలు, కష్టాలు భరించలేక జీవితం మీద విసుగు, విరక్తి పుట్టి నలుగురూ అరణ్యానికి వెళ్ళి దేవుడి గురించి అనేక సంవత్సరాలు కఠోరంగా, దీక్షగా తపస్సు చేసారు. నలుగురికీ దేవుడు ప్రత్యక్షం అయ్యాడు! "నలుగురిని తలా ఒకే ఒక్క వరం మాత్రమే కోరుకోండి తీరుస్తాను" అన్నాడు.

అమెరికావాడు— "నేను గొప్ప ధనవంతుడ్ని కావాలి" అని వరం కోరుకున్నాడు.

దేవుడు —"తథాస్తు" అన్నాడు.

రష్యావాడు— "నేను చావులేకుండా చిరంజీవిలా బ్రతకాలి" అని వరం కోరుకున్నాడు.

దేవుడు — "తథాస్తు" అన్నాడు.

చైనావాడు— "నేను ఎప్పుడూ ఆరోగ్యవంతుడిగానే ఉండాలి" అని వరం కోరుకున్నాడు.

దేవుడు —"తథాస్తు" అన్నాడు.

మన భారతీయుడు మాత్రం—

"ఏడంతస్తుల మేడలో నా మునిమనవడి కొడుకు బంగారు ఉయ్యాలలో పడుకొని ఉండగా, రత్నాల గొలుసు పట్టుకొని ఆనందంగా జోలపాట పాడుతూ నా భార్య ఉయ్యాల ఊపుతుంటే, నా రెండు కళ్ళతో చూసి ఆనందించే వరం ప్రసాదించు దేవుడా" అంటూ వరం కోరుకున్నాడు.

దేవుడు మనస్సులో— "ఏమి తెలివి తేటలురా భారతీయుడివి. ఒక్కే ఒక్క వరంలో ఆరోగ్యం, ఆయుషు, ధనం, తన భార్య క్షేమము, తన వంశాభివృద్ధి, వాళ్ళ ఆర్థికాభివృద్ధిని కోరుకున్నాడు"అని అనుకొని, భారతీయుడి తెలివి తేటలకు మురిసిపోయి — "తథాస్తు" అని వెంటనే మాయం అయిపోయాడు! క్షణం ఆలస్యం చేస్తే భారతీయుడి తెలివి తేటలకు తానేమయి పోతానేమోనన్న భయంతో!

— మానుగట్ల శరత్ చంద్ర.